తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం 19 జనవరి 2026 | పేజీలు : 8
Follow :

## సంక్షేమానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్

### ❍ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్ జనవరి 17 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు లబ్ధిదారులకు 27కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన చెక్కులతో పాటు, అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన వారికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్వయంగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం ఆర్థికంగా భారంగా మారకూడదని, ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉండి, వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఒక వరమని, బాధితుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి నిధులు మంజూరు చేయిస్తున్నామని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే తమ లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా ప్రతి పేదవాడికి న్యాయం చేస్తామని పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలోని సందర్శించి మొట్టమొదటిసారి సారపాకకు చెందిన భానోత్ మమత అనే మహిళకు సిజేరియన్ ఆపరేషన్ చేసి పండంటి మగబిడ్డకు పురుడు పోసిన వైద్యులను అభినందించారు. అదేవిధంగా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, మండలంలోని ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం: ఎస్ఐ కోటేష్



**పాలక వీడు (జనంసాక్షి)**
మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదమని పాలకవీడు ఎస్ఐ కోటేష్ అన్నారు. అరైవ్ - అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా పాలకవీడు పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ రహదారి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ కోటేష్ వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, నేరమని తెలిపారు. జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల ఎదుటివారి కూడా ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలీసు సూచనలను పాటించాలని అన్నారు. నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

### భారీగా ఆస్తి నష్టం

### కాలి బూడిదైన ఒరిజినల్ డాక్యుమెంట్లు, ఇంటి సామాగ్రి

**దేవరకొండ, జనవరి 18(జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన పున్న అలివేలు ఇంట్లో శనివారం ఎవరు లేనీ సమయంలో భారీ అగ్నిప్రమాదం జరిగి 3లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వాపోయారు. తాళం వేసి ఉన్న ఇంట్లో 35 వేల నగదు, 45 తులాల వెండి 10 గ్రాముల బంగారంతో పాటు స్థిరాస్తి ఒరిజినల్ డాక్యుమెంట్లతో పాటు ఇంట్లో పట్టుచీరలతో సహా పూర్తిగా కానీ బూడిద అయ్యాయి. అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణం తెలియక బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ప్రమాదానికి గల కారణాలను విచారించి న్యాయం చేయాలని కోరారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## వైద్య చికిత్సకు ఆర్థిక సాయం..

### వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత..



**భద్రాచలం జనవరి 18 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- క్యాన్సర్ తో బాధపడుతున్న భద్రాచలం కు చెందిన శేషు కుమార్ వైద్య చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయితను అందించింది. క్యాన్సర్ తో బాధపడుతున్న శేషు కుమార్ కు ఆర్థిక చేయూత అందించాలని వారి కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు ను కోరగా సానుకూలంగా స్పందించిన ఆయన వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ శ్రీనివాసరాజును ఆర్థిక సాయం అందించాలని సూచించారు. ఈ నేపద్యంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రవీంద్రనాథ్ చేతుల మీదుగా రూ 10 వేల చెక్కును అందజేశారు.

## కోదాడలో టూరిస్టుల పాలన.. షాడోల పెత్తనం

- ❍ కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యం గాని వాగ్దానాలుచేసింది..
- ❍ చిత్రహింసల వలనే కర్ల రాజేష్ మరణం..
- ❍ అవినీతి మరియు అభివృద్ధిపై చర్చకు సిద్ధం..
- ❍ కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..



**కోదాడ, జనవరి 18( జనంసాక్షి):** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆచరణకు అమలు కానీ వాగ్దానాలను చేయడంతో పాటు కోదాడ నియోజకవర్గం ప్రజలంతా తమ కుటుంబ సభ్యులు లేనని నమ్మబలికి గెలిచిన ఎమ్మెల్యే తమ సమస్యలు చెప్పుకుందామంటే నెలకు మూడు సార్లైనా దర్శనం ఇవ్వడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు ఆదివారం కోదాడలో తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ కోదాడ పట్టణంతోపాటు మండలానికి ఒక షాడో ఎమ్మెల్యే తయారై ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని.. అధికారులతో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు.. పోలీసుల చిత్రహింసలతోనే దళిత బిడ్డ రాజేష్ దుర్మరణం పాలయ్యారని. ఇప్పటివరకు అసలు దోషి సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయలేదని ఆయనను కాపాడుతుంది ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ అని స్పష్టం చేశారు..పోలీస్ స్టేషన్లో సీసీ ఫుటేజీలను బహిరంగపరచాలని రాజేష్ మృతికి చిత్రహింసలే కారణమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధారాలు బహిర్గతం చేసినప్పటికీఎస్సైని సస్పెండ్ చేయకపోవడం శోచనీయమన్నారు. నాడు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో తాను శంకుస్థాపనలు చేసి పూర్తిచేసిన అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి దంపతులు ప్రారంభోత్సవాలుచేస్తున్నారు తప్పితే రెండు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి జరిగింది.ఏమీ లేదని ఉదాహరణలతో వివరించారు. నియోజకవర్గంలోని బేతవోలు, నారాయణ గూడెం తదితర గ్రామాల్లో పోలీసులు అక్రమంగా తమ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడంతో పాటు దాడులు నిర్వహించారని. కోదాడ పట్టణ స్టేషన్ అధికార పార్టీకి కార్యాలయంగా మారిందని. అకారణంగా ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.. కోదాడ మున్సిపాలిటీ అవినీతి కంపులో కొట్టుమిట్టాడుతుందని , పాలన గాడిని.. తప్పిందన్నారు.. తీర్మానాలు లేకుండా కోటి రూపాయల అవినీతి జరిగినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు,మున్సిపాలిటీ కొత్త భవనానికి మార్చేందుకు రవాణాకు 25 లక్షలు బిల్లు వేసి అవినీతి చేసినప్పటికీ పట్టించుకున్న దిక్కు లేదన్నారు. ఇక టెండర్లు లేకుండా అవినీతికి పాల్పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు.ఆర్డిఓ చొరవ తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తక్షణమే లబ్ధిదారులకు అందజేయాలన్నారు. గ్రీన్ ట్రిబ్యునల్ నోటీసులతో కోదాడ పట్టణంలో నిరుపేదలు భయ భ్రాంతులకు గురవుతుంటే తాము ఓదార్చి భరోసా ఇచ్చామని.. తాము వెళ్లేదాకా ఎమ్మెల్యేకి ఈ విషయం తెలియకపోవడం దురదృష్ట కరమన్నారు.పైగా బిఆర్ఎస్ పై విమర్శలు చేయటం ఆమె అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. కోదాడ పట్టణంతోపాటు నియోజకవర్గంలో జరిగిన అవినీతి అభివృద్ధిపై తాము బహిరంగ చర్చకు సిద్ధమని అనామకులతో మాత్రం కాదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్ కె నయీమ్. జానకి రామాచారి. దేవ బత్తిని సురేష్, తొగరు రమేష్, నర్సిరెడ్డి, ఉపేందర్ శివాజీ ,భాగ్యమ్మ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## శతాబ్ది ఉత్సవాలకు బయలుదేరిన సిపిఐ శ్రేణులు

రామన్నపేట, జనవరి 18 (జనంసాక్షి): ఖమ్మంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభకు రామన్నపేట సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ ఆధ్వర్యంలో ఆదివారం భారీ సంఖ్యతో పార్టీ శ్రేణులు బయలుదేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడే వానిదే ఎర్రజెండా అని,ప్రజా సమస్యల్ని తీర్చడంలో ముందుండే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.సభకు బయలుదేరిన వారిలో జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి కళ్లెం రామచంద్రు, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు శివరాత్రి సమ్మయ్య, రైతు సంఘం అధ్యక్షులు ఊట్కూరి కృష్ణ,ఏనుతుల రమేష్,ఊట్కూరి భగవంత,బాలగోని మల్లయ్య, గంగాపురం యాదయ్య,గంగాపురం వెంకటయ్య, వీరమల్ల ముత్తయ్య, సుదర్శన్, శంకర్, సదానందం,కడయ్య, అంజయ్య,నరసింహ చారి,పెండెం రవి,అందె పాండు,కళ్లెం యాదగిరి,గొరిగె శంకరయ్య,ఎర్ర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# తేగులుకు టాబ్లెట్





**అన్నపురెడ్డిపల్లి జనవరి 18 (జనంసాక్షి)** ఆధునిక వ్యవసాయ పద్ధతిలో రోజు రోజుకు మార్పులు ఎంతో వేగంగా మారుతున్నాయి.మారుతున్న కాలంతో పాటు రైతులు కూడా అంతే వేగంగా పరిగెడుతున్నారు. యసంగి వరి పంటలో కాండం తొలుచు పురుగు కోసం రైతులు పని బారంతో పాటు ఖర్చును కూడా తగ్గించేందుకు ఒక్క టాబ్లెట్ చాలు అంటూ టెరటరి మేనేజర్ పుల్లారెడ్డి ఎడిఎ రవి కుమార్ మండల వ్యవసాయ అధికారి అనూష ఆధ్వర్యంలో శనివారం డెమో కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ నాటు వేసిన 10 నుండి 15 రోజులు మధ్య కాలంలో ఎఫ్ఎంసికి సంబధించిన క్లోరింట్రానిలిప్రోల్ మాత్రలు రైతులకు అందుబాటులోకి వచ్చాయి అని ఆ మాత్రలు కాండం తొలుచు పురుగును నివారిస్తుంది అని అన్నారు.ఈ మాత్రలు వలన రైతుకు పని భారంతో పాటు వరి దుబ్బు కూడా చాల లావుగా చేస్తుంది అని అన్నారు.రైతులు రెండు ముడు ఎకరాలకు ఈ మాత్రలు వేసిన వరి పొలాలను మాత్రలు వేయని వరి పొలాలు రైతులు చూడండి అని చాలా తేడా కనిపిస్తుంది అని అన్నారు.రాజపురం గ్రామంలో బన్నె కృష్ణయ్య, కృష్ణారెడ్డి, ఏసుబాబు, మల్లిఖార్జునరెడ్డి, నాగేశ్వరావు, శ్రీనివాసరావు పలువురు రైతులు సుమారు 80 ఎకరాలకు ఈ మాత్రలు వేసినారు అని ఫలితాలు చాలా మంచిగా వున్నాయి అని అన్నారు.అదే గ్రామానికి చెందిన పుచ్చకాయలు గణపతిరెడ్డి వరి పొలంలో వ్యవసాయ అధికారుల సమక్షంలో శనివారం డెమో చేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో డీలర్ సత్యనారాయణ రెడ్డి, వెంకటరామిరెడ్డి, బొబ్బిలి,సత్యనారాయణరెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

- మండల సదస్సులు, జీవో.నెం 3 పై పోరాటం సేవాలాల్ సేన
- గిరిజనుల పోడు భూములకు పట్టాలు అందించాలి



**టేకులపల్లి,జనవరి18(జనంసాక్షి):** ఎన్నికలలో గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం లో సేవాలాల్ సేన జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సురేష్ నాయక్ మాట్లాడుతూ, 05/02/2026 శుక్రవారం లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో, 12/02/2026 గురువారం టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన మండల స్థాయి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. గిరిజన నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు.జీవో 3 సుప్రీంకోర్టు రద్దు వల్ల గిరిజన నిరుద్యోగులు గణనీయంగా నష్టపోతున్నారని తెలిపిన ఆయన, 25/03/2026 నుంచి 29/03/2026 వరకు ఇల్లందు మండలం నుంచి భద్రాచలం ఐ టి డి ఏ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని ప్రకటించారు. జీవో– 3 స్థానంలో కొత్త జీవో తీసుకు వచ్చి గిరిజనులకు మేలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో గిరిజనుల పాత్ర ప్రాముఖ్యమైనదని, ఏజెన్సీ ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచారని గుర్తు చేశారు. పోడు భూములకు పూర్తి సర్వే చేసి హక్కు పత్రాలు కల్పించాలి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రమేష్ నాయక్,అధికార ప్రతినిధి బి.నాగరాజు నాయక్, ప్రచార కార్యదర్శి జరుపుల లాలు నాయక్, మండల అధ్యక్షులు బి.కిషన్ నాయక్,బోడ బాలు నాయక్, పవన్ కళ్యాణ్ నాయక్, బోడ శేఖర్ నాయక్, ధరావత్ కొక్క నాయక్, ధరావత్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ బహిరంగ సభకు తరలిన టేకులపల్లి శ్రేణులు



**టేకులపల్లి, జనవరి 18 (జనంసాక్షి):** సిపిఐ (భారత కమ్యూనిస్టు పార్టీ)100 సంవత్సరాల వేడుకలను చలో కామ్రేడ్ – చలో ఖమ్మం భారీ బహిరంగ సభకు టేకులపల్లి మండల కేంద్రం నుండి సిపిఐ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ భద్రాద్రి జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ100 సంవత్సరాల చరిత్ర తో పేదల కోసం నిరంతరం పోరాటాలు చేసిందని,కార్మికుల హక్కుల కోసం ఉద్యమించింది. రైతుల బతుకుల కోసం త్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐ పార్టీది.1925లో ప్రారంభమైన సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తయి101సంవత్సరం లోకి ప్రయాణంలో సామాజిక న్యాయం సమానత్వం, లౌకికత్వం అనే సిద్ధాంతంతో దేశ ప్రజలకు మార్గ దర్శనంగా నిలిచిందన్నారు.సిపిఐ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువ శక్తిగా కార్యకర్తలు మారాలని పార్టీని బలోపేతం చేయాలని ముఖ్యంగా ప్రజాసంఘాలను మహిళా సంఘాలను కార్మికుల కర్షకుల పక్షాన పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అయితా శ్రీరాములు, నాగార్జున చారి, దేగల రమేష్,భాస్కర్, శ్రీను, సుందర్ పాల్,మధు, సతీష్, రవీందర్, చింత కన్నయ్య,నాగేశ్వరావు,యువరాజు, ఇందిరా, సుగుణ, అరుణ, మల్లేశ్వరి, రాంబాయి, నరసమ్మ, వెంకటరమణ,మోతి,సోనీ,కృష్ణవేణి, జయమ్మ, అవంతిక,లలిత,బిచ్చలి విజయ,స్వరూప తదితరు లు సభకు బయలుదేరారు.

# మధిర మున్సిపాలిటీలో జనరల్ వార్డులకు అధికార పార్టీలో పెరుగుతున్న డిమాండ్

**16,17,18 వార్డుల్లో పెరుగుతున్న ఆశావాహులు**




**మధిర, జనవరి 18 (జనంసాక్షి):** మధుర మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వుడ్ కావడంతో రాజకీయం వేడెక్కింది. సుమారు 11 జనరల్ వార్డులు కేటాయించడంతో అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావాకుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది.రిజర్వేషన్ ఆయన వార్డుల ద్వారా సీట్లు కోల్పోయిన వాళ్ళు ఈ వార్డులపై దృష్టి పెట్టారు. దీనితో ఈ వార్డులకు గిరాకీ ఏర్పడింది.మిరియాల రమణ గుప్తా,కోనా దని కుమార్,దేవి శెట్టి రంగారావు,గుర్రాల శ్రీనివాస్ రెడ్డి లతో పాటుమరికొందరు ఈ వార్డులపై కన్నేసినట్టు సమాచారం.18 వ వార్డులో బీసీ కమ్యూనిటీ లు ఎక్కువగా ఉండటంతో ఇక్కడ ఓసి అభ్యర్థిని పోటీ పెడతారా లేక బీసీ అభ్యర్థిని రంగంలోకి దింపుతారా వేచి చూడాలి.లేక 18 వార్డు నివాసితుడు తలలోని నాల్కలా వుండే మొండితోక సుధకర్ ని ఆ వార్డు ప్రజలు బలంగా కోరుకుంటున్నారు మరి ఆయనకే ఇస్తారా

అలాగే 11,12 వార్డులు కూడా ఎస్సీ కమ్యూనిటీ ఎక్కువగా ఉండటంతో అక్కడ నాయకులను ప్రసన్నం చేసుకోవడానికి కొంతమంది ఇప్పుడే ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.11,12 మాజీ వార్డు కౌన్సిలర్స్ ఇక్కడ నుండే పోటీ చేస్తారా లేకపోతే ఇక్కడ నుండీ ఎస్సీ రిజర్వేషన్ సీట్లలోకి వెళ్తారా అనేది వేచి చూడాలి.

12 వ వార్డు మాజీ కౌన్సిలర్ మొండితోక నాగరాణిఈ వార్డు నుండే పోటీ చేయడానికి ఇష్టపడతార అనేది వేచిచూడాలి.4 వ వార్డు నుండీ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడానికి సామినేని రామనాదం రేసులో ఉన్నారు. ఈ వార్డు నుండి బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి బిక్కి కృష్ణ ప్రసాద్తన సతీమణి బిక్కి అనితనుఇదే వార్డ్ నుండి పోటీ చేయిస్తున్నట్లు సమాచారం.దీనితో ఈ వార్డులో రసవత్తర పోటీ ఉండటం ఖాయం.మిగతా జనరల్ వార్డుల్లో అక్కడ స్థానిక అభ్యర్థులు పోటీ చేయటానికి తగు ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం.ఏదైనా జనరల్ వార్డుల్లో పోటీ చేయడానికి కొంతమంది నాయకులు నానా ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం.ఈ వార్డుల్లో చివరి క్షణాల్లో జంపింగ్ జలానీలు కూడా ఉండి పార్టీలు మారి పోటీ చేసే అవకాశం ఉంది.



## గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ లుగాఎన్నికైన గౌడ కులస్తులను ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్స్ లో గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మద్దిరాల మండలం పోలుమల్ల గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన రేసు లింగయ్య దంపతులను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.అభినందించిన వారిలో ఎంఎస్ రెడ్డి స్కూల్ కరస్పాండెంట్ చామకూరి శ్రీనివాస్ గౌడ్, రాగిరి మల్లేష్ గౌడ్,రేసు శ్రీను గౌడ్, పులుసు శ్రీనివాస్ గౌడ్, ఉపేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రజా కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి
- విద్యుత్ సవరణ బిల్లు విత్తన బిల్లులను ఉపసంహరించుకోవాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



**గరిడేపల్లి, జనవరి 18 (జనంసాక్షి):** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని జి రాంజీ బిల్లును ఉపసంహరించుకోవాలని విద్యుత్ విత్తన బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జనవరి 18 నుండి 19 వరకు జరిగే జీపు జాతా ఆదివారం గరిడేపల్లి మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ సర్కార్ పాలనలో ప్రజా వ్యతిరేక రైతు కార్మిక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సమస్యల్ని పరిష్కరించాల్సింది పోయి కొత్త సమస్యలను తీసుకువస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబిజి రాంజి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశంతో పలకడానికి వీలు లేనటువంటి హిందీ ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు ఈ పథకంలో 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ప్రజలను నమ్మించడం కోసం 125 రోజులకు పెంచారని చెప్పారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు 200 రోజుల పని దినాలు కల్పించాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారని అన్నారు. 125 రోజుల పని నోటిఫైడ్ ఏరియాలకు మాత్రమే వర్తిస్తుందని బిల్లులో పేర్కొందన్నారు. కేంద్ర ప్రభుత్వము గత చట్టంలో తొంబై శాతం నిధులు ఇవ్వాల్సి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం పది శాతం మాత్రమే ఖర్చు చేసేది అన్నారు. కానీ ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేయడం కొరకు రాష్ట్రాలు 40 శాతం వాటా చెల్లించాలని ఈ చట్టంలో పొందుపరిచారని విమర్శించారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వకపోవడం వల్ల ఉపాధి హామీ పనులు ఆగిపోతాయన్నారు. ఈ విధంగా ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అవుతుందని చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని దీని ద్వారా కార్మికుడు సంఘం పెట్టుకునే హక్కు నీ సమ్మె చేసే హక్కుని కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే తప్పుడు చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్, సిఐటియు నాయకులు మల్లయ్య, వెంకన్న, రాములు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో బీజేపీ జెండా ఎగురవేయాలి

## మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో సూర్యాపేటలో బీజేపీ జెండా ఎగురవేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ జరిగిన సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికల విజయ సంకల్ప సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ తో కలిసి పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు అభ్యర్థుల ఎంపిక కోసం కమిటీని నియమించినట్లు తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తమ పేర్లను కమిటీకి ఇవ్వాలని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీలోని 48 వార్డులలో వార్డు కమిటీలు వేయాలని, పార్టీ కార్యాలయాలు ప్రారంభం చేసి, ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికి ప్రచారం చేయాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయి నాయకులను వార్డులలో ఇంచార్జ లుగా నియమిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రేషన్ బియ్యం పంపిణీ, గ్రామాలలో రోడ్ల నిర్మాణం, పట్టణంలో అమృత్ పథకం ద్వారా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇస్తుందని తెలిపారు. జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం నిర్మాణం చేస్తుందని అన్నారు. సూర్యాపేటకు రైల్వే లైన్ పై కేంద్రం సర్వే చేసిందని, త్వరలోనే రైల్వే లైన్ పనులు జరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ కోసం కేంద్రం నిధులు సమకూరుస్తుందని చెప్పారు. కేంద్రం చేస్తున్న అభివృద్ధిపై వార్డులలో ప్రచారం చేయాలని, సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని అన్నారు. బీజేపీ నాయకులు కలిసిమెలిసి పని చేసి సూర్యాపేట మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, నాయకులు కర్నాటి కిషన్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, సలిగంటి వీరేంద్ర, రంగరాజు రుక్మారావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూసీ నది కాలుష్యాన్ని అరికట్టాలి

**భూదాన్ పోచంపల్లి, జనవరి 18 (జనంసాక్షి):** మూసీ నది కాలుష్యాన్ని అరికట్టి, ఆయకట్టు ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణా జలాలను అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహించిన సిపిఎం శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమల నుంచి విడుదలవుతున్న వ్యర్థాల వల్ల మూసీ నది విషపూరితమై, పరిసర ప్రాంత ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే మూసీ నది ప్రక్షాళనకు చర్యలు చేపట్టాలని, ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరారు. సమావేశానికి గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, గ్రామ నాయకులు అందెల యాదగిరి, అశోక్, బాత్క బిక్షపతి, కంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన పాలకవర్గానికి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

రామన్నపేట, జనవరి 18 (జనంసాక్షి): మండలంలోని నీర్నెముల గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు ఆదివారం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు. నూతనంగా గెలుపొందిన సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి , ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్, వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ ఆవరణలో శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ వాస్తవ్యులు బండ జగన్ మోహన్ రెడ్డి కూతురు బండ సౌమ్య ల్యాబ్ టెక్నీషియన్గా , ఎంబీబీఎస్ పూర్తి చేసిన తిరుగుడు మమత మల్లికార్జున్ కూతురు తిరుగుడు సాయి హర్షిత, ముత్యాల లింగయ్య రాణి కూతురు ముత్యాల దివ్య, నెర్లకంటి యాదయ్య కూతురు నెర్లకంటి అఖిలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యువత చెడు అలవాట్ల వైపు వెళ్లకుండా సన్మార్గంలో నడవాలని, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్న ఊరికి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధిలో మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అధ్యక్ష కార్యదర్శులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గంగుల సోమేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నోముల యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుర్వి శ్రీనివాస్, తిరుగుడు మల్లికార్జున్, నోముల నరసింహ, గంగుల రామ్ రెడ్డి, నాగటి సోములు, నాగటి స్వామి, నోముల రాజశేఖర్, ముత్యాల మధు, ముత్యాల నవ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎండి కలీం వైద్యానికి ఆర్థిక సహాయం అందజేత

**కొండమల్లేపల్లి, జనవరి 18 (జనంసాక్షి):** దేవరకొండ పట్టణ కేంద్రానికి చెందిన ఎండి కలీం వృత్తిరీత్యా మెకానిక్ వృత్తి. గత 20 రోజుల క్రితం ఇంట్లో అకస్మాత్తుగా జారిపడి కాలు, నడుము విరిగిపోయాయి. వైద్యానికి 35 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆల్ మెకానికల్ మోటార్ ఫీల్డ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ మెకానిక్స్ తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఇటీవల ఇంట్లో జారిపడి ఆస్పత్రిలో వైద్యం పొందుతున్న మెకానిక్ ఎండి కలీంను ఆల్ మెకానికల్ మోటార్ ఫీల్డ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. సురేందర్ రెడ్డి పరామర్శించి వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని ట్రాక్టర్ మెకానిక్స్ తరుపున 35 వేల రూపాయలు ఎండి కలీంకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎండి కలీం అనారోగ్యంతో బాధపడటం బాధాకరమని కలీం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారివెంట ఎండి మక్బూల్, రామాచారి, ఎస్.కె హుస్సేన్, కిషోర్, నరసింహ, లింగం తదితరులు పాల్గొన్నారు.



# టిపియుఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్

**కొండమల్లేపల్లి, జనవరి 18 (జనంసాక్షి):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియుఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ ని ఎంపిక చేసినట్టు తెలంగాణ రాష్ట్ర టిపియుఎస్ అధ్యక్ష, కార్యదర్శులు ఓర్నాల రాజశేఖర్, తెలకలపల్లి పెంటయ్య తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులుగా కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ ని ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నా సేవలను గురించి నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం కల్పించినందుకు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా వారిని రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు అభినందనలు తెలిపారు.



# తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు



రామన్నపేట, జనవరి 18 (జనంసాక్షి): తెలంగాణలో రాబోయే ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమేనని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని నిధాన్ పల్లి గ్రామంలో బిజెపి పార్టీ జెండా నూతన దిమ్మె ఆవిష్కరణ మండల అధ్యక్షుడు బంద మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కాసం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ దిమ్మె ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీనీ గ్రామాలలో ప్రజలు ఆదరిస్తున్నారని, ప్రతి గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం వల్లనే గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య బిజెపి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్, ఏలే చంద్రశేఖర్, మదూరి ప్రభాకర్ రావు యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు, పల్లపు దుర్గయ్య, రాపోలు రమేష్ మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, బట్టి రమేష్ కార్యదర్శులు గన్నెబోయిన మధు, రేపాక లింగస్వామి, బాత్క నరేష్, శనగొండ మల్లికార్జున చారి, మద్దెలపూరి ఐలయ్య, భువనగిరి వెంకటేష్, పోసబోయిన మాధవ్, చల్ల కార్తీక్ రెడ్డి, నడిగోటి సురేష్, బూత్ అధ్యక్షులు శివాజీ, పందుగ అశోక్, ఆగు లింగస్వామి, సల్ల లాలయ్య, సల్ల సైదులు, గజ్జి వెంకటేష్, రాచకొండ మహేష్, కొండ నవీన్, కొండ గౌతం, బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# డిఫెన్స్ డ్రైవింగ్ తో ప్రమాదాలు నివారించవచ్చు

## ఎస్సై నాగరాజు

నూతనకల్ జనవరి 18( జనంసాక్షి) అరైవ్ – అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా డిఫెన్స్ డ్రైవింగ్ తో ప్రమాదాలు నివారించవచ్చని ఎస్సై నాగరాజు వివరించారు ఆదివారం మండల కేంద్రంలో వాహనదారులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, నేరమని తెలిపారు. జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల ఎదుటివారికి కూడా ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు, పోలీసు సూచనలను తప్పక పాటించాలని అన్నారు. నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉమేష్,వెంకన్న, రమేష్, గంగరాజు, వివిధ షాపుల యజమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులు ఐక్యంగా ఉండాలి

**గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ**

**నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లకు ఘన సన్మానం**





సూర్యాపేట (జనంసాక్షి): గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో గౌడ ఉద్యోగుల సంఘం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బెల్లంకొండ రామ్మూర్తి అధ్యక్షతన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన గౌడ కుల గ్రామ సర్పంచ్ లను ఘనంగా సన్మానించి మాట్లాడారు. పాలకులు బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు.మద్యం దుకాణాలన్నింటిని గౌడ కులస్తులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. గౌడ కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని కోరారు.గ్రామాల అభివృద్ధికి కృషిచేసి మంచి గుర్తింపును తెచ్చుకోవాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కాంపాటి రాధాకృష్ణ, దేశగాని పాపయ్య గౌడ్,అసోసియేట్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్ గౌడ్, కోశాధికారి గుణగంటి వెంకటేశ్వర్లు, మెంచ్ కనకమల్లు గౌడ్,పులుసు సాయిబాబా గౌడ్,అల్లాడి సత్యనారాయణ గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్, తుమ్మల శ్రీనివాస్ గౌడ్, మొక్క రమేష్ గౌడ్, లింగాల రవి, సురభి శ్రీధర్, తండ అంజయ్య గౌడ్, జలగం పురుషోత్తం గౌడ్, చౌగాని వెంకన్న గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయిబాబా గౌడ్, సుదగాని నాగేశ్వరరావు గౌడ్, పులుసు వెంకటయ్య గౌడ్,రేసు శ్రీనివాస్ గౌడ్ కక్కిరేణి నాగయ్య గౌడ్, శనగాని వెంకన్న, గౌడ్ గుణగంటి వెంకన్న,గౌడ్,బెల్లంకొండ శ్యామ్ గౌడ్, చీకూరి అనిల్ గౌడ్, మహిళా నాయకురాలు రాంబాయి, ,అల్లాడి పద్మావతి,తండ పద్మ, దంతూరి అంజలి, భూపతి స్వరూప, కవిత, హేమలత,గౌడ జర్నలిస్టులు గునగంటి సురేష్ గౌడ్,రాగిరి మల్లేష్ గౌడ్, ఉయ్యాల నర్సయ్య గౌడ్,తండు వెంకటేష్ గౌడ్,దోసపాటి అజయ్ గౌడ్,గుడిపూడి రామకృష్ణ గౌడ్,కాటం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మండలంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు







కల్లూరు జనవరి 18(జనం సాక్షి) సినీ రంగంలో మకుటంలేని మహారాజు,,తెలుగుదేశం పార్టీ వ్యవస్థ పకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలను కల్లూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కల్లూరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో స్వర్గ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు అదేవిధంగా మండల పరిధిలోని చెన్నూరు, యజ్ఞ నారాయణపురం, లింగాల, చంద్రు పట్ల గ్రామాలలో టిడిపి పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు కోలాహలంగా నిర్వహించారుఈ సందర్భంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనిఎన్టీఆర్ విగ్రహా నికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు . అదేవిధంగా కల్లూరు పట్టణంలో గల తెలుగుదేశం పార్టీ దిమ్మ వద్ద ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొ ని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యేమట్టా రాగమయి దయానంద్ ప్రసంగించారు. ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చి తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా చాటిన మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ఎన్టీ రామారావు అని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం సినీ రాజకీయ రంగాలలో ఎదురులేని వ్యక్తిగా రాణించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల ప్రజలను రాజకీయంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లి సమాజంలో సముచిత స్థానం కల్పించిన మహనీయుడు అని ఆయన సేవలను కొనియాడారు. తొలుత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపిపార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షులు పొట్రూ శ్రీనివాసరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దివంగత నేత ఎన్టీఆర్ చిత్రపటానికి టిడిపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ప్రసంగించారు. పేదలకు అన్నం పెట్టాలని రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం , జనతా వస్త్రాల పంపిణీ,ఆడపిల్లలకు ఆస్తి హక్కు వంటి తదితర పథకాలు చేపట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా స్వర్గీయ ఎన్టీ రామారావు నిలిచారని తెలిపారు. నేటితరం నాయకులకు ఎన్టీఆర్ ఆదర్శనీయుడు అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ప్రజలకు ప్రయాణికులకు, బాటసారులకు, హమాలీ కార్మికులకుపులిహోరప్యాకెట్లనుపంపిణీచేశారు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ వీరాభిమాని మూగ వికలాంగుడు షేక్ చిన్న బుడెన్ కు లింగాల గ్రామానికి చెందిన. తెలుగుదేశం పార్టీ నాయకులు సైకిల్ ను బహుమతిగా అందజేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు,, మాజీ ఎంపీటీసీ పొట్రు శ్రీనివాసరావు, కట్టా గోపాలరావు, జాస్తి శ్రీనివాసరావు, బొల్లం మిసాల కృష్ణగౌడ్, టిడిపి పట్టణ కమిటీ అధ్యక్షులు దూ పకుంట్ల మురళీకృష్ణ,, కాకర్ల రంగారావు, గోసు కృష్ణారావు, మోరంపూడి బాలకృష్ణ విజయదాస్ షేక్ చిన్న బుడెన్, ఆళ్ల వెంకటేశ్వరరావు చంద్రు పట్ల సర్పంచ్ కాటమనేని వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ పైళ్ల రాధాకృష్ణ . బానోతు చిట్టిబాబుకాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, సత్తుపల్లి మున్సిపాలిటీ మాజీవైస్ చైర్మన్, తోట సుజల రాణి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు,బొల్లం రామారావు గౌడ్, బొల్లం శంకర్ గౌడ్, టిడిపి కాంగ్రెస్ పార్టీల నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన నవీన్ నికోలస్



**మర్రిగూడ, జనవరి 18 (జనంసాక్షి)**
పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందిస్తున్న రాష్ట్ర విజన్ బుక్ హైదరాబాద్ లో స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్ఆర్ ఫౌండేషన్ వారు విద్యార్థుల అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిం చడం అభినందనీయమని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి విద్యారుల మంచి ఫలితాలకై ఈ మెటీరియల్ ఉపయోగపడుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రాక్టీస్ చేయాలని దీంతో పాటు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరే విధంగా ప్రభుత్వం తో పాటు పి ఆర్ ఆర్ లాంటి ఫౌండేషన్ వారు విద్యార్థుల చేయూత కోసం భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండు రంగారావు విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో రూపొందించాలని వాటికోసం మా వంతు ప్రోత్సాహం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# పుర పోరుకు సిపిఎం సిద్ధం

## ఎండి జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి



**భువనగిరి, జనవరి 18(జనంసాక్షి)**
భువనగిరి పట్టణ మున్సిపాలిటీ లో పోటీకి చేయడానికి సిపిఎం సిద్ధంగా ఉన్నదని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్ లో పట్టణ విస్తృతస్థాయి సమావేశం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య అధ్యక్షతన జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన సిపిఎం పోరాటం చేయడంలో ఎనలేని కృషి చేసిందన్నారు. ఇండ్లు ,ఇండ్ల స్థలాల కోసం దశల వారి పోరాటాలు నిర్వహించి పేద ప్రజలకు ఇండ్లు ఇప్పించడంలో సిపిఎం పాత్ర ముఖ్యమైందన్నారు. ఇప్పటికీ 700 సర్వే నెంబర్లో పట్టాలిచ్చిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పోరాటాలు చేస్తున్నారని అన్నారు.ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఎర్రజెండా అండగా ఉంటుందని వారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన రాజలేని పోరాటాలను నడుపుతుందన్నారు. నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే సిపిఎం అభ్యర్థులను భువనగిరి మున్సిపాలిటీలో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ,సిపిఎం సీనియర్ నాయకులు గద్దె నరసింహా, కొలుపుల వివేక్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వనం రాజు, కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, దాసరి మంజుల ,పర్వతం బాలకృష్ణ, చింతల శివ, సిపిఎం పట్టణ నాయకులు బండి రవి, బండి వెంకటేష్, గంగయ్య, ఈర్ల రాహుల్, లక్ష్మయ్య, లలిత, రాణి, , కవిత, జంగమ్మ నవనీత నరసింహా, గీస అంజయ్య పాల్గొన్నారు.

# యాదాద్రిలో రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనం





**భువనగిరి, జనవరి 18 (జనంసాక్షి)**
తెలుగు భాష సమితి హైదరాబాద్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు కసీరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 108 మంది కవులు హాజరయ్యారు. భూదాన్ పోచంపల్లి నుంచి వడ్డేపల్లి రాజేశ్వర్, డాక్టర్ పాండాల మహేశ్వర్ కవితా వాచనాలతో ఆకట్టుకున్నారు. పాల్గొన్న కవులకు శాలువాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణంలోని చైతన్య భారతి కళాశాలలో చదువుకున్న 1991 -93 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆనాడు తమకు బోధించిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ తమ గురువులు బోధించిన విద్యతో అందరూ ఒక్కొక్క వృత్తిలో నైపుణ్యం సాధించుకుంటూ స్థిర పడ్డామని అన్నారు.పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చాలా ఏళ్ల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు యాదగిరి, వెంకట్ రెడ్డి, సోమశేఖర్, రామ్మోహన్ రావు, ప్రమీల, విద్యార్థులు జి.మల్లారెడ్డి, ఎన్.శరత్, శ్యాంసుందర్, రుక్మారెడ్డి, భద్రారెడ్డి, శాస్త్రి, సురేందర్ రెడ్డి, శేష్మని, గోదాదేవి, గీత, విజిత, హరీష్ రెడ్డి, జనార్ధనచారి, వైఎల్ఎన్ శాస్త్రి, కోతి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల స సమ్మేళనం

**హాలియా జనవరి 18 జనంసాక్షి**
హాలియాలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఆదివారం2000-03 విద్యా సంవత్సరానికి చెందిన డిగ్రీ బిఎస్సి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 22 సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని అలనాటి తీపి జ్ఞాపకాలను, కళాశాల మధురస్మృతు లను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యా బోధన చేసిన అధ్యాపకులను పిలిచి పూల మాల శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని సంకల్పంతోనే ఇక్కడ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు వివిధ ప్రభుత్వ శాఖల్లో వివిధ సామాజిక వర్గాల్లో ఉన్న విద్యార్థులు ఉన్నతమైన ఉత్తమ సమాజ నిర్మాణం లో భాగస్వామ్యం కావాలని జీవితంలో ఎదిగే కొద్ది ఒదిగి ఉండాలని సూచించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులుగా పనిచేస్తున్న వారితో పాటు పదిమందికి ఉపాధిని కల్పిస్తూ స్వశక్తితో ముందుకు రాణిస్తున్న విద్యార్థులను వారు అభినందించి ఆశీర్వదించారు అనంతరం పూర్వ విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన అధ్యాపకులకు తీపి జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో నాటి కళాశాల ప్రిన్సిపాల్ నిమ్మల లక్ష్మారెడ్డి పేలపూడి బాలకృష్ణ ఉన్నం శీను బాబు మనాది రవీందర్ ఉడుతూరి నాగిరెడ్డి అమరేందర్ విజయ్ సత్యనారాయణ సోమిరెడ్డి లతోపాటు పూర్వ విద్యార్థులు డాక్టర్ సిరిసనగండ్ల శంకర్ సైదులు జనార్దన్ రెడ్డి నాగేశ్వరరావు, నాగరాజు, శ్రీను, సరిత, జానకమ్మ, సంతోషి,వసంత సరస్వతి,అరుంధతి కల్పనా సంధ్యా, రాణి తదితరులు పాల్గొన్నారు.






# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

**భూదాన్ పోచంపల్లి, జనవరి 18(జనం సాక్షి):**
ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. పోచంపల్లి సిపిఎం కార్యాలయంలో గూడూరు రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి ప్రాథమిక సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. పేదలు, చేనేత మరియు కార్మిక వర్గాల సమస్యల పరిష్కారానికి సిపిఎం అభ్యర్థులే నిజాయితీగా పనిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, భేతి కమలమ్మ, పొన్నమోని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లులను ఉపసంహరించుకోవాలి..**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు..**



**కోదాడ, జనవరి 18 ( జనంసాక్షి):** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ కార్మిక , రైతు, వ్యతిరేక విధానాలను విడనాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం కోదాడ పట్టణంలో సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సూర్యాపేట జిల్లాలో బయలుదేరిన జీబు జాతకు స్వాగతం పలకడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక కోడ్ లు రద్దు చేయాలని, జి రాంజీ బిల్లును ఉపసంహరించుకోవాలని, విద్యుత్, విత్తన బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈనెల 18 నుండి 19 వరకు జీపు జాతాను నిర్వహిస్తామని, తెలిపారు. నరేంద్ర మోడీ సర్కార్ పాలనలో ప్రజా వ్యతిరేక, కార్మిక, వ్యవసాయ కార్మిక ,వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సమస్యల్ని పరిష్కరించాల్సింది పోయి కొత్త సమస్యలను తీసుకువస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబిజి రామ్జి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశంతో పలకడానికి వీలు లేనటువంటి హిందీ, ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు .ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు ఈ పథకంలో 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ప్రజలను నమ్మించడం కోసం 125 రోజులకు పెంచారని చెప్పారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు 200 రోజుల పని దినాలు కల్పించాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారని అన్నారు. 125 రోజుల పని నోటిఫైడ్ ఏరియాలకు మాత్రమే వర్తిస్తుందని బిల్లులో పేర్కొందన్నారు .కేంద్ర ప్రభుత్వము గత చట్టంలో 90 శాతం నిధులు ఇవ్వాల్సి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10% మాత్రమే ఖర్చు చేసేది అన్నారు. కానీ ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేయడం కొరకు రాష్ట్రాలు 40 శాతం వాటా చెల్లించాలని ఈ చట్టంలో పొందుపరిచారని విమర్శించారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వకపోవడం వల్ల ఉపాధి హామీ పనులు ఆగిపోతాయన్నారు .ఈ విధంగా ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అవుతుందని చెప్పారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చారని దీని ద్వారా కార్మికుడు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కుని కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిన నరేంద్ర మోడీ సర్కార్ రైతులు పెద్ద ఎత్తున సంవత్సర కాలంగా పోరాటం చేసి అనేకమంది అమరులై మోడీ మెడలు వంచి రెండు చేతుల క్షమాపణ చెప్పించిన ఘనత రైతు పోరాటందని అన్నారు.వెంటనే తప్పుడు చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాదివెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,, సిఐటియు కోదాడ పట్టణ కార్యదర్శి ఎం. ముత్యాలు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ నాయకులు ఏం రామారావు ,కే వెంకటేశ్వర్లు బొల్లం సైదులు ముత్తయ్య నాగరాజు, సైదులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

**○ జనవరి 25న భాగ్యనగరానికి తరలిరండి ○ ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి**



**భద్రాచలం జనవరి 18 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో జనవరి 25 నుండి 28 వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా మహాసభలు జరుగనున్నాయని, ఈ మహాసభల సందర్భంగా 25వ తేదీన హైదరాబాదులో గొప్ప బహిరంగ సభ జరగనున్నదని, ఈ బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలి రావాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం జ్యోతి పిలుపునిచ్చారు. ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ సమాజంలో సగభాగనికి పైగా ఉన్న స్త్రీలు తీవ్ర అణచి వేతకు గురవుతున్నారని, లైంగిక వేధింపులు, అత్యాచారాలకు గురవుతున్నారన్నారు. మహిళల హక్కుల కోసం, చట్టాల రక్షణ కోసం ఐద్వా దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తోందని, సనాతన ధర్మం పేరుతో మహిళలను పాతకాలం పరిస్థితిలకు నెట్టి వేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు.

నేటి పరిస్థితులలో స్వేచ్ఛ, సమానత్వం, స్త్రీ విముక్తి, ప్రజాస్వామ్యం నినాదాలతో ఐద్వా ముందుకు పోతుందని అన్నారు. మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఐద్వా అఖిలభారత మహాసభలు హైదరాబాదు నగరంలో జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 25న జరిగే బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, వై పూర్ణిమ దేవి, పట్టణ కమిటీ సభ్యులు ఉస్తెల జ్యోతి, జి నాగలక్ష్మి, కే రమణ చెన్నూరి, వెంకటరమణ, సుశీల, ఎస్ కే చోటిమా, కనక శ్రీ, డి నాగలక్ష్మి, సరోజినీ, సిహెచ్ ధనలక్ష్మి, ఎస్ రమా తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం



**దమ్మపేట,జనవరి 18 (జనం సాక్షి):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు,30వ వర్ధంతిని పురస్కరించుకొని, దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం బాలాజీ థియేటర్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించి మిఠాయిలు పంచారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎండి వలీపాషా, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్,నాయుడు వీరస్వామి,నాయుడు బాబురావు, నాయుడు సుబ్బారావు,బంధం శ్రీవాసరావు, బోగి సత్యం,కణితి లక్ష్మణరావు, వార్డు సభ్యులు రూపా రాంబాబు,పసుమర్తి రామభద్ర, ఉయ్యాల లక్ష్మీనారాయణ,భుక్య రాజు, శోభుల వెంకటేశ్వరరావు, షేక్ మౌలాలి,దయాకర్, సజ్జా రాంబాబు,చెర్ర ధర్మారావు, పానుగంటి మణికంఠ,డొక్కా ప్రకాశ్,పొదిలి కృష్ణ,రూపా నాగ రాజు నాయకులు,కార్యకర్తలు,నందమూరి అభిమానులు, పాల్గొన్నారు.

# దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరాలి

- బిఆర్ఎస్ శ్రేణులు కలిసి కట్టుగా పనిచేయాలి..
- మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయం
- రమావత్ రవీంద్ర కుమార్‌బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు



**దేవరకొండ, జనవరి 18(జనంసాక్షి)** దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని,పట్టణ ప్రాంతాల ప్రజలు కాంగ్రెస్ పార్టీపై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని, పారిశుద్ధ్యం నుంచి ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒక్కటి కూడా లేదన్నారు.ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెడుతూ మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందన్నారు అని ఆయన అడిగారు. పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని, అదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.కలిసికట్టుగా పోరాడి ఎన్నికల్లో మంచి విజయం నమోదు చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టిన మొదటి మున్సిపాలిటి దేవరకొండ అని ఆయన గుర్తు చేశారు.బిఆర్ఎస్ పార్టీ హయాంలో దేవరకొండ పట్టణం అభివృద్ధి కావడం జరిగింది అని ఆయన తెలిపారు.మిషన్ భగీరథ ద్వారా పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో మంచి నీటి సమస్య శాశ్వత పరిష్కారం కావడం జరిగింది అని ఆయన తెలిపారు.6కోట్లతో దేవరకొండ పట్టణంలో విద్యుత్ సమస్య పరిష్కారం చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, వడత్య రమేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి, గాజుల ఆంజనేయులు, చింతపల్లి సుభాష్, బొడ్డు గోపాల్, నీల రవికుమార్, విరమోని అంజి



గౌడ్, సంకు కొండల్ రెడ్డి,బొడ్డుపల్లి కృష్ణ,పొట్ట మధు,వాజిద్ పాషా,రమావత్ తులిసిరం ,జనీబాబ, మకాం చంద్రమౌళి, ఇలియాస్ పటేల్, పగడిమర్రి నాగరాజు,జమీర్ బాబా,అఫ్రోజ్,బాబా పాల్గొన్నారు.

# యుగ పురుషుడు యన్టీఆర్



అన్నపురెడ్డిపల్లి జనంసాక్షి



టేకులపల్లి లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



మధిరలో ఎన్టీఆర్ 30 వ వర్ధంతి



## బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు

ఖమ్మం, (జనంసాక్షి) :

పేదలు, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు దివంగత నందమూరి తారక రామారావు అని యువ నాయకుడు, స్మార్ట్ కిడ్జ్ స్కూల్ కరస్పాండెంట్, విద్యావేత్త చింతనిప్పు కృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ చైతన్యతో పాటు పలువురు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.



## ఎన్టీఆర్ కు ఘన నివాళులు..

భద్రాచలం జనవరి 18 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా భద్రాచలం 6వ వార్డు పరిధి కూనవరంరోడ్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు అర్పించినారు. భద్రాచల పట్టణ అధ్యక్షుడు తాళ్లూరు చిట్టిబాబు అధ్యక్షున, తెలుగుదేశం పార్టీ నాయకురాలు 6 వార్డు సభ్యురాలు అభినేని వినీల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు నర్రవాణి, కావూరి గోపి, పెద్దినేని లక్ష్మి పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, కొడాల శ్రీనివాసన్, కంభంపాటి సురేష్, కోనేరు రాము, అభినేని శ్రీనివాసరావు, కోనేరు దుర్గ, పోటు వెంకటేశ్వర్లు, చల్లగుల్ల నాగేశ్వరావు, రేపాక రాంబాబు, నూతలపాటి దాసయ్య, కొడాలి చంటి, గున్నం రమేష్, కొండవీటి అశోక్, కొర్లపాటి రాము, బోడెపుడి కృష్ణమూర్తి, పోటు రంగారావు, కే రాజేంద్రప్రసాద్, వెంగమాంబ సుబ్బారావు, అక్కుల శ్రీను, గంగినేని కిరణ్, కిరీటి, మోత్కూరి వీరయ్య, బొడ్డపాటి రామారావు, చావ లక్ష్మీనారాయణ, పల్లెంటి దేశప్ప, కొండవీటి చిరంజీవి, పోటు నరేష్, దారపునేని కృష్ణ, రాజమండ్రి అచ్యుతరావు, చినిగిరి చిట్టిబాబు, దొడ్డపనేని భాస్కర్, మద్దిపాటి రాము, జనసేన నాయకులు రాంప్రసాద్ బండి, బిజెపి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రత్నం, రమాకాంత్, నర్రా రాము, పెద్దినేని శ్రీనివాస్, దారపునేని రాంబాబు, దుద్దుకూరి సాయిబాబా, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కు ఘనంగా నివాళులు అర్పించారు.

## అందరివాడు మన ఎన్టీఆర్: శెట్టి రంగారావు

ఖమ్మం, జనవరి 18 (జనంసాక్షి)



తెలుగు దేశం పార్టీ నిర్మాత అందరి అభిమానపాత్రుడు అన్న ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు,నల్లమల వేణు, సోమారపు ఉపేందర్ రెడ్డి, కొడాలి రత్నాకర్, బత్తుల బసవపున్నయ్య, పొదిల శ్రీనివాసరావు తదితరులు ఈ సందర్భంగా శెట్టి రంగారావు మాట్లాడుతూ బిసిలకు రాజ్యాధికారము ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దని తెలుగు జాతి వున్నంత వరకు ఎన్టీఆర్ అందరి మనసులలో స్థిరంగా నిలిచివుంటాడని అన్నారు.. సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిన ఘనత అన్న ఎన్టీఆర్ గారిదని తెలిపారు.. నేడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఖమ్మం బైపాస్ ఎన్టీఆర్ సర్కిల్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.



పెంట్లం గ్రామంలో మెయిన్ సెంటర్ నందు అశ్వారావుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కట్రం స్వామి దొర ఆదేశాల మేరకు నర్సింగ్ సుధాకర్ ఆధ్వర్యం లో స్వర్గీయ ఏంటి రామారావు 30 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి జనంసాక్షి



బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ కు ఘన నివాళులు..

# ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

ఖమ్మం, (జనంసాక్షి):





తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని జిల్లా కాంగ్రెస్ నాయకుడు దుద్దుకూరి సుమంత్ చౌదరి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన జూలూరుపాడు, గుండెపుడి గ్రామాల్లో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలుగుజాతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాళ్లూరి వెంకటేశ్వరావు, కొమ్మినేని పాండురంగరావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కృష్ణయ్య, యండపల్లి చిట్టిబాబు, జవ్వాది వీరయ్య, వార్డు సభ్యులు చిలుకూరి శ్రీను, వేల్పుల గోపాలకృష్ణ, గోగుల వెంకటేశ్వర్లు, భూక్యా నర్సింహారావు, పునాటి నర్సింహారావు,జవ్వాది శ్రీను, టీడీపీ నాయకులు బాధవత్ సత్యం, యల్లంకి రవి, పునాటి వెంకటేశ్వర్లు, నర్సింహారావు(స్ట్రడ ) తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్



గుర్రంపోడ్‌లో ఘనంగా నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు



జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ పార్క్ లో ఆదివారం ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు ఒక వ్యక్తి కాదని మహోన్నతమైన శక్తి అని అన్నారు. సూర్యాపేట జనంసాక్షి

## వాసవి క్లబ్ ల సామాజిక సేవలు

# అభినందనీయం

సూర్యాపేట (జనంసాక్షి):
వాసవి క్లబ్ లు సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు వరసలో ఉంటాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 104ఏ గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్ అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ రీజియన్ 6లో వాసవి కపుల్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో శివసాయి మార్కెటింగ్ సోలార్ ఎనర్జీ వారి సహకారంతో ఆర్ఈసి బుద్ధ శ్రీనివాస్ గుప్తా కుమారుడు బుద్ధ మహాదేవ గుప్తా పుట్టినరోజు, మౌని అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆదివారం సూర్యాపేట కొత్త బస్టాండ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో వాసవి క్లబ్ ల ద్వారా మహిళకు కుట్టు మిషన్ ల పంపిణీ, స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ నూనె కిషోర్ కుమార్ , క్యాబినెట్ ట్రెజరర్ ఉప్పల వెంకటరమణ, ఐఈసి ఆఫీసర్లు సింగరికొండ రవీందర్, గుండా శ్రీదేవి, ఐపిసిలు కలకోట లక్ష్మయ్య , రీజయన్ ఆర్సీ జూలకంటి నాగరాజు, రీజియన్ సెక్రటరీ కలకోట అనిత, వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ బుద్ధ శ్రవణ్ కుమార్ గుప్త, సెక్రటరీ చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఎన్టీఆర్ అభిమానులు పెద్దిరెడ్డి రాజా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ గణేష్ చౌరస్తా వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు సినీ నటులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సూర్యాపేట జనంసాక్షి



పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని టౌన్ హాల్, కోదాడ రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
హుజూర్ నగర్ జనంసాక్షి



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం రామన్నపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మత్తుకు యువత చిత్తు

### గంజాయి మత్తులో మునిగిన యువతి- సీక్రెట్ పీరుస్తున్న యువతి

కథలాపూర్, జనవరి 18(జనం సాక్షి)
మండలంతో పాటు పల్లెలో గంజాయి డ్ర గ్స్ విచ్చలవిడిగా చలామణి అవ్వడంతో ప్రజలు ఆందోళన గురయితున్నారు. అంతేకాకుండా కోరుట్ల,కథలాపూర్, మేటుపెల్లి, ఇబ్రహీంపట్నం, అలా గ్రామంలో విచ్చలవిడిగా యువత గంజాయి డ్రగ్స్ మత్తులో మునిగిపోతున్నారు. ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు చలామణి... రాజ్యమేలుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో విచ్చలవిడిగా లభ్యమవుతు న్నాయి. దీంతో శివారు ప్రాంతాలు, కోరుట్ల మండలం తో పాటు గ్రామాల్లో కూడా యువత, విద్యార్థులు వాటిని తీసుకుంటూ మత్తుకు చిత్తవుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. గంజాయి తాగిన మత్తులో యువత యువతి ఏం చేస్తున్నారు. వారికి అర్థం కావడం లేదు. ఈ గంజాయి మత్తుకు ఎంతోమంది బానిస అవుతున్నారు తెలియడం లేదు. గంజాయి డ్రగ్స్ అరికట్టడం ఎలా ప్రజల్లో ఆందోళన నెలకొన్నది. విద్యార్థుల భవిష్యత్ కాపాడేది ఎలా. మత్తుకు యువత చిత్తు..యథేచ్ఛగా లభ్యమవుతున్న గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలుయువత, విద్యార్థులే లక్ష్యంగా గంజాయి ముఠాల విక్రయంబానిసలుగా మారుతూ. విద్యార్థుల జీవితాన్ని అంధకారంగా బహిరంగ మార్కెట్‌లో విచ్చలవిడిగా లభ్యమవుతు న్నాయి.యువత యువతి మత్తులో ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఇటీవల ఓ యువతి గంజాయి మత్తుకు బానిసై జన్మనిచ్చిన తండ్రిపైనే ప్రజలు ఆగ్రహంగా మాట్లాడడం జరుగుతుంది.



తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతిని శనివారం కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడా హాక్ కమిటీ సభ్యులు ఓరుగంటి ప్రభాకర్ పార్టీ నాయకులతో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్ లో మున్సిపాలిటీ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహణ

**మర్రిగూడ, జనవరి 18 (జనంసాక్షి)**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం మర్రిగూడ మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ ఎన్టీఆర్ విగ్రహానికిపూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మర్రిగూడమండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు, అనాథలకు పండ్ల పంపిణీ చేశారు. మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ, తెలుగు తేజాన్ని, తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన మహానాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త రాజకీయ చైతన్యానికి తెరలేపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.